REG. No. 757

శ్రీ

అభినవసరస్వతి

యిది యొక మాసపత్రిక

అష్టావధాని. జానపాటి పట్టాభిరామశాస్త్రిచే

ప్రచురింపఁబడుచున్నది.

గుంటూరుజిల్లా, పల్నాడుతాలూకా, జానపాడు.

సంపుటము 6 | 1914 నవంబరు. | సంచిక 11

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు	రు 25	0	0	సహాయులకు	రు 5	0	0
పోషకులకు	రు 10	0	0	చందాదారులకు	2	0	0

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, Guntur
and Published at Janapadu, by the Editor Ashtavadhani
Janapati Pattabhirama Sastry.

ప్రధానపోషకులు

1. శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరిస్వాములవారు.

ఈనెల సొమ్ము చెల్లించిన చందాదారులు.

1 ఆంధ్రభాషాభివర్ధని ప్రొద్దుటూరు.

2 సుంకర జగన్నాయకులుగారు నందిగామ.

3 సరస్వతీసమాజము సికింద్రాబాద.

4 ములుకుట్ల వీరరాఘవశాస్త్రిగారు ఇంకొల్లు.

5 పెద్దిభొట్ల చిననాగేశ్వరరావుగారు తాలూకాక్లర్కు సత్తెనపల్లి.

6 జాజాల వేంకటేశ్వరశాస్త్రిగారు హాలర్వి.

7 ఆర్. మల్లయ్యగారు టీచరు సిరిసిల్ల.

8 పొనుగోటి వెంకట్రావుగారు రాఘవాపురం.

9 విఠలరావుగారు తిమ్మాపురం.

10 పులిపాటి హనుమంతరావుగారు సత్తెనపల్లి.

11 జొన్నలగడ్డ శేషయ్యగారు గుంటూరు.

చివ్వలూరు తెనాలితాలూకా.

మాగ్రామములో 19-10-14 తేదీన ఆంధ్రకళాశాలనందాశ్రమమను పేర నొకపుస్తకాగారమును నొకదానిని స్థాపించినారు. అందు కార్యనిర్వాహకులు.

కార్యదర్శి పెనుమర్తి రామశాస్త్రి.
కోశాధిపతి తూములూరు సదాశివయ్య.
పుస్తకాధ్యక్షుడు కుప్పా సుబ్బన్నశాస్త్రి.
అగ్రాసనాధిపతి కుప్పా శంకరశాస్త్రి.

అభినవసరస్వతి.

సంపుటి 6. | జానవాగు ఆనంద సం॥ కార్తీకమాసము. | సంచిక 11

కృతివిమర్శనము.

శ్రీరామాంజనేయము — ఇది పిశుపాటి చిదంబరశాస్త్రిగారు రచించిన యొక నాటకము. ఇందలి కథ యపూర్వమును నాశ్చర్యకరమును నానందకరమునునగుటయే గాక కవిత్వ మతిమనోహరమును ప్రశస్తకావ్యంబొనదగినదియును, సురక్షితం పనివా శ్రీభద్రాద్రిధర్మ కీర్తన్నియమమూలిచ్చి యీనాటకముఁ బ్రదర్శింపదగినది నాటకంబు దీని ప్రాశస్త్యము మేలుగా వ్రాయఁదలఁచిన ననియుండదు. దీని వెల 0-12-0 వెలయువారు గుంటూరుజిల్లా కర్లపాలెము కళానిలయ కార్యస్థానమునకు వ్రాసికొనవలెను.

కృతజ్ఞతా విజ్ఞాపనము.

మాపత్రికకుఁ బ్రధానపోషకులగు శ్రీ శ్రీ జగద్గురు శృంగేరి శంకరాచార్య గ్రంథాధిపతులు లీమాసమున పంపించిన 50 రూపాయలను సందేశములతో పంపుచున్నారు. "పోషకులుగాఁ జేరుఁ"డని కోరినమాత్రమునఁ బ్రధానపోషకులుగాఁజేరి సమయోచితముగా ము 25 రూపాయలను మనియార్డరు చేసిన గంభీరస్వాంతులు శ్రీ రాజా శ్రీ వేంకటకృష్ణారావు బహద్దరు గారికిని ప్రాపంచక సమాగమమునకు త్రమై యత్యంతగణనీయముగా నిందుపత్రిక పరిణామమును బ్రకటనార్థముగా గాక తమ క్రొత్తప్రవర్తనీయ మిన్నూరు రూపాయలను దయచేసి 8 వత్సరములనుండియు మందుచుండు దుగుచుండగ పోషకబ్రహ్మము బ్రవహించు నానాటి జమీందారులు శ్రీ రాజా యప్పారావు సింహాద్రి అప్పారావు బహద్దరు గారికిని 4 వత్సరములనుండియు వెనుక సంవత్సరమునకు వెనుకటి డీకేఁబకులోనే చందాపంపించుచుఁ బత్రికకు 15వ సంవత్సరము జనవరినుండి తమ పేరు పోషకులలోఁ బ్రచురింపవలసినదిగా స్వాస్థానవిద్వాంసులగు బ్రహ్మశ్రీ పురాణము రామచంద్రశాస్త్రిగారిద్వారమున మాకుఁ దెలియఁజేసిన ముక్త్యాలజమీందారులు శ్రీరాజా వాసిరెడ్డి చంద్రమౌళీశ్వరప్రసాద బహద్దరు గారికిని నెంతయుఁ గృతజ్ఞులమగుచున్నారము. సుమారు అబ్దమునుండి యభినవసరస్వతికి గొనుచున్న జటిప్రోలు గ్రామము పోలవరము జమీందారులుగూడ నిదియవిధమునఁ బోషకత్వమును బూని తమయశశ్చంద్రికచే నాంధ్రదేశమెల్ల వెలుఁగఁజేయఁ బ్రార్థింపఁ బడుచున్నారు.

శ్రీ సౌభాగ్యవిద్యేశ్వర్యై నమః.

ప్రాబోధిక పంచకము.

సీ॥ శ్రీమిహికాంశిఖ ♦ రితను జాతాస్తనా, మృతజముకుళభృంగ ♦ మేలుకొనుము
నిశ్శేషలేఖవరా ♦ నిహృదయకాసార, లోలసితచ్ఛద ♦ మేలుకొనుము
సత్కైకతానభా ♦ స్వద్భక్తియుతజన, జాలసుగదుగ్ధ ♦ మేలుకొనుము
బ్రహ్మాండరుకమహా ♦ ర్యబ్రహ్మవరహంస. తూలికావిహరణ ♦ మేలుకొనుము
తే॥ మిత్రజైవాతృక నయన ♦ మేలుకొనుము లేలిహానోరు భూషణ ♦ మేలుకొనుము
మేలుముక్త్యాలపురవాస ♦ మేలుకొనుము మేలుకొనుము ముక్తీశ్వర♦ మేలుకొనుము॥

సీ॥ సాధువర్గములు ప్రా ♦ బోధిక గీతముల్, మేళగించెదరయ్య ♦ మేలుకొనుము
అర్చకుల్ త్వన్మజ్జ ♦ నార్ఘము సహ్యజా, మృతమును దెచ్చిరి ♦ మేలుకొనుము
అఖిలగణము నేఁటి ♦ యాజ్ఞలనాదలఁ, దాలుపనుండిరి ♦ మేలుకొనుము
అంబుజోద్భవుఁడు పం ♦ చాంగముగైకొని, కేలఁజెప్పఁగనుండె ♦ మేలుకొనుము
తే॥ మృత్యుగర్వాపనోదక ♦ మేలుకొనుము నీలకంఠ మహేశ్వర ♦ మేలుకొనుము
మేలు ముక్త్యాల పురవాస♦ మేలుకొనుము మేలుకొనుము ముక్తీశ్వర♦ మేలుకొనుము

సీ॥ తేఁటులు ఝుంకార ♦ దివ్యనాదంబుల, మేల్కొల్పుఁదమ్ముల ♦ మేలుకొనుము
రతిపరిశ్రాంత ని ♦ ద్రాణుల ఖగములు, మేల్కొల్పుఁ గవముల ♦ మేలుకొనుము
చందనగిరినుండి ♦ చల్లనిపిల్లతె, మ్మెరలివె చనుదెంచె ♦ మేలుకొనుము
కుక్కుటోకోయని ♦ కుక్కుటములరొదల్, మించెనదెసలను ♦ మేలుకొనుము
తే॥ మేనకాత్మజాహృదయేశ ♦ మేలుకొనుము మీనకేతనదర్పహ ♦ మేలుకొనుము
మేలు ముక్త్యాలపురవాస♦ మేలుకొనుము మేలుకొనుము ముక్తీశ్వర♦ మేలుకొనుము॥3

సీ॥ శ్రీతులపాలిటివాఁడ ♦ చిచ్చుకన్నులప్రోడ,మీనుడాల్ దొరసూడ ♦ మేలుకొనుము
బూమెలరేకిమీఁద ♦ ముమ్మొనవాల్ కేఁడ,మినుసిగ మొనకాఁడ ♦ మేలుకొనుము
భక్తపరాధీన ♦ భంజితహస్తిన, శైలరాజస్థాన ♦ మేలుకొనుము
భుజగేంద్రభూషణ ♦ పురదైత్యశిక్షణ, కాలగర్వహరణ ♦ మేలుకొనుము
తే॥ బాలశుభ్రాంశుశేఖర ♦ మేలుకొనుము కాలకూటాసిత శిరోధి ♦ మేలుకొనుము
మేలు ముక్త్యాలపురవాస♦ మేలుకొనుము మేలుకొనుము ముక్తీశ్వర♦ మేలుకొనుము॥ 4

సీ॥ ముక్తీశ్వరపుర ప్ర ♦ భుపరంపరేప్సిత, జాలదగ్ధహదేవ ♦ మేలుకొనుము
వాసిరెడ్డికులాగ్ర ♦ వభవపతిశ్రీచంద్ర, మౌళీశ్వరార్చిత ♦ మేలుకొనుము
ప్రాచీనగోత్రజ ♦ రామచంద్రకవితా,లోల సన్నుతిపాత్ర ♦ మేలుకొనుము
కృష్ణాధునీఘుమా ♦ ర్మిసముదయచరత్న, మీరసంసేవిత ♦ మేలుకొనుము
తే॥ ఫాలశుంభద్విలోచన ♦ మేలుకొనుము మూఁవిభుజీకృతాచల ♦ మేలుకొనుము
మేలుముక్త్యాలపురవాస ♦ మేలుకొనుము మేలుకొనుము ముక్తీశ్వర♦ మేలుకొన॥ 5

శ్లో॥ దూరీకృతాని దురితాని దురక్షరాణి
దౌర్భాగ్యదుఃఖదురహంకృతిదుర్వచాంసి
సారం త్వదీయచరితం నితరాం పిబంతం
గౌరీశ! మామిహ సముద్ధర సత్కటాక్షైః॥

మ॥ దురితంబుల్ శుభహీనముల్ విసుఖముల్ దుర్వర్ణసంయుక్తముల్
దురహంకారము లైన బ్రహ్మలిపులన్ దూరంబుగాఁ ద్రోసి నీ
చరితక్షీరముఁ గ్రోలుచున్న నను నిజన్మంబునం ద్వద్దయా
కరనేత్రాంచలవీక్షణంబులను వేగం బ్రోవు గౌరీశ్వరా! ॥ 92

శ్లో॥ సోమకళాధరమౌళౌ కోమలఘనకంధరే మహామహసి
స్వామిని గిరిజానాథే మామకహృదయం నిరంతరం రమతాం

చ॥ చంద్రకిరీటుఁడున్ జలదసన్నిభకంధరుఁడున్ శుచిప్రభా
సాంద్రమహత్స్వరూపుఁడును స్వామియునై చెలువొందు శీతశై
లేంద్రతనూభవారమణుఁ డింపు దలిర్పఁగ నా యెడంద ని
స్తంద్రత నిత్యముం గడుముదంబునఁ గ్రీడ యొనర్చుఁ గావుతన్॥ 93

శ్లో॥ సా రసనా తే నయనే తావేవ కరౌ స ఏవ కృతకృత్యః
యా యే యౌ యో భర్గం వదతీక్షేతే సదార్చతః స్మరతి॥

ఉ॥ ఒప్పుగ నీశ్వరుం బొగడుచున్న దె నాలుక, సోత్సవంబుగాఁ
దప్పక చూచుచున్న యవె తథ్యము కన్నులు, కోర్కు లూర నె
ల్లప్పుడు పూజ సల్పు నవె హస్తములౌ నవి గాక సంతసం
బుప్పతిలన్ స్మరించు నతఁ డొయ్యన భక్తవరుండు భూస్థలిన్ ॥ 94

శ్లో॥ అతిమృదులౌ మమ చరణావతికఠినం తే మనో భవానీశ!
ఇతి విచికిత్సాం సంత్యజ శివ! కథమాసీద్గిరౌ తథా ప్రవేశః

ఉ॥ అంతకజేత! "నాపదము లబ్జదళంబులఁబోలు, నీమనం
బెంతయుఁ గర్కశం" బనుచు నివిధి సంశయమంది యాత్మ నీ
వింత క్రుధన్ సహింప నిఁక నెవ్వరు నం గరుణింతు రద్రిభృ
త్ప్రాంతములందు నీవు నిరతం బెటు సంచరియింతు వట్టులన్ ॥ 95

బరికింపం దగ దృష్టి కందని పరబ్రహ్మంబవౌ నీవు వి
స్ఫురదూపం బిల నేక్రియం గనుల నేఁజూతుఁ వచింపంగదే॥ 99

శ్లో॥ స్తోత్రేణాలమహం ప్రవచ్మి న మృషా దేవా విరించాదయః
స్తుత్యానాం గణనాప్రసంగ సమయే త్వామగ్రగణ్యం విదుః
మాహాత్మ్యాగ్రవిచారణ ప్రకరణే ధానాతుషస్తోమవత్
ధూతాస్త్వాం విదు రుత్తమోత్తమఫలం శంభో! భవత్సేవకాః

చ॥ స్తవమొనరింప వేల్పులు విచారణ సల్పెడువేళలందు నో
శివ! నిను ముందు చెప్పుదురు, సృష్టి లయ స్థితిదార్ఢ్యమందు నీ
కెవరును సాటిరాక వడినేగిరి ధాన్యపుఁబొట్టుచాడ్పునన్
భవ! యికఁజాలు నీదు నుతి సల్పితి నున్నది వాస్తవంబుగన్॥100

గద్య.

ఇతి శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీమచ్ఛంకరాచార్య
విరచిత శివానందలహరీ స్తోత్రం.

శా॥ శ్రీమత్తుంగెడవంశవారినిధికిన్ శీతాంశుఁడౌ రామకృ
ష్ణామాత్యుండొనరించెనీ స్తవము పద్యశ్రేణిగాఁగన్ సుధీ
స్తోమంబెన్న భవత్కృపాగరిమపాత్రుం జేసిరక్షింపుమో
స్వామీ! మోర్జమపాటిపూర్వరనివాసా! కృత్తివాసా! శివా!

శుద్ధపత్రిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
2	18	జ్ఞర్మల	జ్ఞిర్మల
3	7	తావకీయ	తావకీన
...	26	నేరఁడు	నేరద
7	24	కృతా	కృత్వా
9	2	దక్షుసి	వక్షుసి
,,	22	సంభం	స్రంభం
,,	24	రంభింప	రంభింపంగ
10	11	తాపి	తాప్తి
,,	12	సత్కృతుని	సత్కృతిని
,,	14	సహింప	విహింప
,,	26	సిల	నిల
12	16	సమరచి	సమరిచి
13	2	విగళితా	విగళితాః
,,	20	తిన్ని	తన్ని
14	5	విద్వా	విద్యా
,,	20	క్పతిశ్చ	కృతిశ్చ

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
15	4	సంబార	సంచార
16	6	క్షుద్రా	క్షుద్రా
,,	11	వాలోద్యత్తో	వాలో ద్యత్తా
,,	12	శాఖ	శాఖా
17	8	శాజీవే	రాజీవే
,,	22	నినద్రైఁ	నినద్రైః
18	8	సాంగేక్షణ	పాంగేక్షణ
,,	19	నిత్యాయా	నిత్యాయ
19	25	జక్ర	వక్ర
20	1	ద్వ్యాప్తి	గ్వ్యాప్తి
,,	7	తుషాశ	తుషార
3	24	స్నమతే!	స్సుమతే!
24	10	మేటు	మేటి
,,	15	గోర్క్యు	గోర్క్యు

వ॥ మఱియునిట్లు బాహ్యపీఠస్థితలింగంబునందు సహస్రారస్థిత మహాలింగకళ గురూక్తమార్గంబునఁ బ్రణవంబున నావేశింపఁజేసి బాహ్య వస్తువుల నర్ఘ్యపాద్యాద్యుపచారంబులఁ బూజించి పూజాంతంబున నమ్మహాలింగకల ప్రణవంబుచేత హృదయాంతస్స్థలితాకాశంబున విసర్జనంబుచేయవలయు నిది కేవలజీవన్ముక్తిప్రదయగు పరమశివపూజ యనంబడు నిట్లొనర్ప లేకున్న హృదయంబున నుమామహేశుల శ్రుత్యుక్తసరణి సకలావయవపూర్ణవిగ్రహులుఁగా ధ్యానంబుసేసి ప్రణవాకారవామనాసాగతనిశ్వాసవశంబునఁ బుష్పాంజలియం దాకర్షించి యాపుష్పంబులు పీఠస్థ లింగమస్తకంబున నునిచి యథోక్తగతిం బూజించి పూజాంతంబునఁ దల్లింగ నివేదితపుష్పంబులు దక్షిణనాసాపుటంబున నాఘ్రాణించి తదారోపితవిగ్రహులగు నుమామహేశ్వరుల హృదయంబున విసర్జనంబుసేసి నిరంతరధ్యానంబుఁజేసిన నిట్టి పూజవలన నిష్కాముండైన బ్రహ్మజ్ఞానంబును సకాముండైన నిజాభీష్టభోగంబులు నిజన్మంబున సిద్ధించు, నింక స్వకులాచారంబున లోకానుచరణంబుగాఁ బూజించిన జన్మాంతరంబున విశేషఫలంబునొసంగు గావున నిన్నివిధంబుల శివపూజ యమేయఫలదయగు నదెట్లనినఁ బూర్వోక్తక్రమంబున బాహ్యస్థితలింగమ్మునం దావాహనంబుసేసియర్ఘ్యపాద్యాచమనంబులొసంగి యాపోహిష్ఠాదిమంత్రంబులనైనం బురుషసూక్తంబునైనం బంచాక్షరీమంత్రంబుచేనైన స్నానంబొనరించి యంతఁబ్రణవ పంచాక్షరంబుననైనఁ బ్రణవంబుచేనయిన వస్త్రోపవీతగంధపుష్పధూపదీపనైవేద్యంబులొసంగి పానీయంబుతోడంగూడ హవిర్నివేదనంబుఁజేసి పునరాచమన తాంబూల మాల్యానులేపన దండీవన్నమస్కారంబులొనర్చి లౌకికవైదికస్తోత్రంబుల స్తుతులొనర్చి పూర్వోక్తక్రమంబునఁ బ్రణవంబుచేత నమ్మహాదేవు సర్వజ్ఞు సర్వకారణు హృదయాంబరంబున విసర్జనంబుఁ జేయవలయు, నిట్టిపూజబ్రహ్మచారి గృహస్థ వనవాసులు దినదినంబునుం జేయవలయు, సన్యాసి కేవల

ప్రణవంబునఁబూజింపవలయు నమోఘంబగు శివమంత్రంబు స్త్రీశూద్రు లొనర్పందగు నన్యవర్ణంబులు దేవాలయంబునఁ బూజ చూచి నమస్కారస్తోత్రంబులు చేయవలయు నిట్లు శివపూజ నెవ్వరయినఁ దమ తమ యధికారంబులకొలఁది భక్తిచేతం జేసిన వారలజన్మంబులు సఫలంబులు, వారలకు భుక్తియు ముక్తియుఁ గ్రమంబునం గలుగు"నని సూతుఁడు శౌనకాదులకు శివపూజా మహిమంబుఁజెప్పి మఱియు నిట్లనియె॥ 113

సీ॥ "కలఁడు పూర్వంబున ఖలుఁడు పాపాత్ముండు
పురుషాధముండైన పుల్కసుండు
పాంథులవధయించి బ్రహ్మహత్యలుచేసి
నిర్ఘృణుండై కూర్చె నిఖిలధనము
వానికిమిత్రుండు తన్మనిలింపుఁడొకండు
గణికాంగనాభర్త గలఁడు వాని
కొసఁగెఁ దద్ధనములో నొకకొంత దానిచేఁ
దృప్తుఁడై పలికె భూదివిజుఁడిట్లు
"ఓరినిర్ఘృణ! మూఢాత్మ! ఘోరదురిత
జాలమొనరించి తిటమీఁదఁ జచ్చితేని
నీకుగతియేమి"యన వాఁడునిజపురాకృ
తజనిసాహస్రముల సుకృతంబువలన॥ 114

తే॥ విమలమతిదోఁప దండవిద్వినతి జేఁసి
"దేవ! విప్ర! సుబంధుఁడ వీవనాకు
నధిపుఁడిగు శోకలాఖ్యుని యాజ్ఞచేత
సలిపితిని ఘోరపాతకసమితి నెపుడు"॥ 115

క॥ అనిపల్క వానిమాటలు।విని కరుణావివశుఁడగుచు విప్రప్రవరుం
డనుఁ బశ్చాత్తాపంబునఁ।"జనెనీపాపంబులెల్ల సద్గతివినుమా॥ 116

శా॥ శ్రీమద్వ్యాఘ్రపురంబు యోగిదివిషచ్ఛ్రేష్ఠంబు పుణ్యస్థలం
బామాహాత్మ్య మగమ్యమెవ్వారికి, నిత్యానందుఁడై పార్వతీ
రామావల్లభుఁ డందు నృత్యము జగద్రక్షార్థమైచేయు, త
ద్ధామం బీవును జేరి భక్తికలనాతాత్పర్య మేపారఁగన్॥ 117

తే॥ అభ్రసభఁజూచి దూరమం దధికభక్తి
బిలిచి దండవ ద్వినతులు నెమ్మిఁజేసి
యోగులకు భోగులకును విరాగులకును
స్వార్జితార్థంబు దానంబు సలిపి యంత॥ 118

తే॥ అమ్మహాస్థలి కథయమానట్లు నీవు
రక్షణముసేయు మటమీఁద నక్షయంపుఁ
బదమునీకబ్బు"నని చెప్పె బ్రాహ్మణుండు
పొనఁగ విని నీచుఁడైనట్టి పుల్కసుండు॥ 119

తే॥ ధరణి సద్విజుఁడైనయా పరమహంస
ఘన చిదంబర ధామంబు గదిసినట్లు
తాను సద్విజుఁడగుచు నుద్దామలీల
ఘనచిదంబరధామంబు గదిసె వేగ॥ 120

సీ॥ ఆరీతిసద్భక్తినరిగి యచ్చటవాఁడు
శ్రద్ధచే స్నానంబుసలిపి యంత
స్వార్జితంబైనట్టి సర్వస్వమును యోగు
లకు నన్యులకు నిచ్చి ప్రకటభక్తిఁ
దొడరి పంచక్రోశదూరంబునను నిల్చి
యభ్రసభాలోక మాచరించి
వినతులుగావించి దినదినంబీరీతి
గడుపుచు మఱికొంతకాలమునకు
స్థానరక్షణమిషమునఁ జచ్చియపుడె
పుణ్యగౌరవమున నాకభోగమంది

వ్యాఘ్రపురినాథుకృప విఘ్నవర్జితముగ
మహితనిర్వాణ మొందెదె నోమహానులార॥ 121

తే॥ బ్రాహ్మణుండును వ్రతసమాపన మొనర్చి
స్నాన మొనరించి యమ్మహాస్థానమందు
నంబికేశు మహేశుఁజిదంబ రేశుఁ
బూజగావించి తత్కృపఁ బొందెముక్తి 122

మ॥ మునులై పూర్వు లనేకు లా శివుని లింగంబందుఁ బూజించి పా
వనముక్తింగని రింకఁగొందఱు మహావల్మీక కేదార స
ద్ఘనరామేశ్వరసోమనాధవిలసత్కాంతారవృద్ధాచలా
ఖ్యనుతశ్రీనగమూర్త్యతారగిరిముఖ్యానూన దేశంబులన్॥ 123

తే॥ శివునిఁబూజించి ముక్తినిజెందె రింకఁ
గొంద రిండ్లను బూర్వోక్తగుణవిధాన
కలన నిజశక్తిఁబూజించి కనిరిముక్తి
భోగములుగోరికొందఱు భోగులైరి॥ 124

క॥ ఏటికిఁబహులాలాపము। లేటికినాయాసమింక నీశ్వరు హిమరు
గ్జూటునిబూజించుటచేఁ। బాటిలుఁదాభుక్తిముక్తి ప్రాణులకెపుడున్॥

తే॥ శ్రద్ధచేత మహాదేవుఁ జంద్రమౌళిఁ
బూజచేసినయంతనే భుక్తి ముక్తి
గలుగు నిదిమాని ప్రారబ్ధకర్మవశత
నల్పఫలకృత్యములుచేతు రవనిజనులు॥ 1?6

క॥ మీరలు భక్తిశ్రద్ధల। మీఱక పూర్వోక్తసరణి మేరుశరాసున్
సారతరభుక్తిముక్తిదు। వారకపూజింప మోక్షవైభవ మమరున్॥"

చ॥ అనవినిమౌనిచంద్రులు మహాత్ముని సూతుని జూచి మ్రొక్కి నె
మ్మనములసంతసించి పురమర్దను శంకరుఁ బూజచేసి వా
రనయము పుత్రపౌత్రసుహృదాప్తజనాళికిఁజెప్పి వారిచే
తను బొసఁగింపఁజేసిరి యథావిధిగా శివపూజ నిచ్చలున్॥ 128

శా॥ పూజాతుల్యవిశేషమెద్ది? ధరణిం బూర్ణుండు శంభుండు త
త్పూజాసక్తియచేఁ బ్రసన్నుఁడగు నాభూతేశుఁ డాద్యుండు దాఁ
బూజాతోషితుఁడైన సర్వసురలున్ బూజోన్నతింగాంతురం
చోజన్ వేదశిరోనువాదములయం దొప్పారు నెల్లప్పుడున్॥ 129

* శక్తిపూజావిధి *

తే॥ "సర్వశాస్త్రార్థవిజ్ఞానసంవిదుండ
వగుదుసూత! మహాప్రాజ్ఞ! యనఘ! శక్తి
పూజవినిశింపు" మన మునిపుంగవులకు
సూతుఁడిట్లనిచెప్పె విఖ్యాతిమెఱయ॥ 130

చ॥ "అరయఁగశక్తిపూజవినుఁ డాదరణంబున భుక్తిముక్తివి
స్ఫురణముగల్గుదీన నిది శోభిలుచుండుధరిత్రిబాహ్య మాం
తరమన నందు బాహ్యము ద్విధాపరికల్పితమాను దాంత్రికం
బరుదుగ వైదికంబనఁగ నార్యజనోత్తములార! చూడఁగన్॥ 131

సీ॥ వైదికుండైనను వైదికపూజయుఁ
దాంత్రికుండైనను దంత్రపూజ
గావింపఁదగు సర్వదైవంబులకు నిది
తెలియక యన్యథాస్థితిని జేయ
నతఁ డధోగతిఁజెందు నాసనావాహనా
దర్ఘ్యపాద్యాచమనాతిశుద్ధ
సలిలసుస్నానాచ్ఛలలితాంబరకలాప
గంధపుష్పావళికలితధూప
దీపనైవేద్యమాల్యానులేపనముల
సమ్యగారార్తివినతి విసర్జనముల
బాహ్యమునఁబూజసర్వదైవంబులకును
జేయవలె భక్తిమాత్మకచేతనదియు॥ 132

వ॥ మంత్రనాయకయగుచుండు మాతృకకు వ్యతిరేకంబుగా మంత్రంబులుగలుగ వమ్మాతృకయును స్థూలసూక్ష్మతరభేదంబుల మూఁడువిధంబులై యుండు నదియు గురూపదేశంబుచేఁగాని శాస్త్రకోటులం దెలియంబడదు, ఇంక నభ్యంతరపూజ కధికారియైన బాహ్యపూజవిడిచి యభ్యంతరపూజసేయవలయు, ఆధారయు నిరాధారయు నన ద్వివిధంబగు, అందు నిరాధార మహత్తరయగు,ఆధార గురూక్తక్రమంబుగా వర్ణసంక్లుప్తవిగ్రహంబునం దతిప్రీతిఁ బరమేశ్వరి నారాధించుటయగు, సంవిద్రూపయగు మాతృకయందు మనోలయంబు చేసిన నిరాధారపూజయగు, పరమార్థంబున నీసంవిద్రూపంబె పరాశక్తియగు, అట్లగుట మతిమంతుండు నిత్యంబును సంవిత్పూజారతుండుగావలయు, ఈసంవిత్స్వరూపంబున కన్యంబేమియుఁ లేదు, కలయట్లతోఁచెనేని నదియు సంసారంబనంబడు, అట్లగుట సంసృతినాశంబుకొఱకు సాక్షిణియు నాత్మరూపిణియు సంవిద్రూపయుఁ బ్రపంచోల్లాసవర్జితయు నగుపరాశక్తిని సంవిద్వాచకశబ్దంబులగు ప్రణవహృల్లేఖాది మంత్రంబులచే నాదరంబున ననాకులుండై పూజించి మనంబుచేతనే విసర్జనంబుచేసి యంతట స్వానుభూతిచేత స్వానుభూతిస్వరూపయగు నమ్మహేశ్వరిఁబూజించి తదభేదస్థితివసించు టిది పురుషార్థప్రదయు వైదికదర్శితయు నగు శక్తిపూజ, దీని మీరలును మదుక్తమార్గంబునఁ జేయుం"డని చెప్పిన సూతునకు శౌనకాదిమునివ్రాతంబు లిట్లనిరి, 133

• శివభక్తపూజ •

తే॥ "శర్వుఁ బూజించి యాపరాశక్తిపూజ
సేయ నేర్చినభక్తుండే శివుఁడుదలఁప
అట్టిశివభక్తుఁబూజించునట్టివిధము
దెలుపుమా సూత!మాకును ధీసమేత!" ॥ 134

వ॥ అనినవిని సూతుండిట్లనియె, 135

క॥ "చెప్పెదభూసురులారా! యప్పురునిసుభక్తపూజయతిముదమునవిూ
రిప్పాడెవిఁ బూజింపుఁడు। తప్పకపరమేశభక్తతతిఁ గడుభక్తిన్॥
సీ॥ ఏవిధంబుననైన నీశ్వరభక్తుల
నతితృప్తినొందించు టదియపూజ
యనినేనుజెప్పితి నదిగాకకొందఱు
తద్జ్ఞులు పూజావిధానములను
వేర్వేఱఁ బల్కిరి వివరింతు వానిని
భక్తుల శ్రీపాదపద్మయుగము
గడుగుట యభ్యంగ గాత్రమర్దన మహి
తాన్నదానాదిక దానసమితి
యర్థదానంబు స్రక్చందనాదిదాన
ము లొసఁగియుఁ గామినీవస్త్రముఖ్యమైన
దానములొసంగఁ బూజయైతనరుధరణి
నిల్లుపూజింపఁగల్గుఁ దా నిహము పరము॥ 137
తే॥ మున్ను వైశ్యుండుగలఁడు సమున్నతార్థుఁ
డతఁడుగాంచెను నల్వుర నాత్మభవుల
నందుఁ బూర్వజుఁ డఖిలగుణాశ్రయుండు
శంభుభక్తుండు దా బ్రహ్మచర్యరతుఁడు॥ 138
క॥ ఆతఁడు జననాంతంబుల। కాతతభయమంది కాశి కరిగియు భక్త
వ్రాతము పూజలఁదనుపుచుఁ। జేతోఽతీతామృతంబుఁ జెందెన్ వేగన్॥
క॥ రెండవసుతుఁడును గడుధని। కుండై సోమేశ్వరమున గురుతరధన ము
ద్దండిత భక్తులకిడి గుణ। పండితుఁడై ముక్తిగాంచె భార్యయుదానున్
క॥ మూడవపుత్రుఁడు బంధుల। వీడి మహాన్యాయవృత్తి విత్తార్జకుఁడై
వీడనిపూర్వతపస్స్థితి। వేడుకతో వ్యాఘ్రపురికి వేచని యచటన్ ॥141
ఆ॥ వత్సరత్రయంబువసియించి భక్తుల
కన్నపానచందనాంబరాది

సకలవస్తువితతి సర్వస్వమునొసంగి
ముక్తిగాంచె వేగ భక్తికలిమి॥ 142
తే॥ వానినాలవపుత్రుఁ డవార్యదోష
కలితుఁడై బ్రహ్మహత్యలుసలిపి ధనము
గూర్చి నటవిటగాయకకోటికిచ్చి
తరుణజారవారాంగనావరుఁడునగుచు॥ 143
ఉ॥ అంతట సర్వరోగనిచయావృతుఁడై కడు బ్రహ్మరాక్షసా
క్రాంతుఁడునై కృశింపఁగ ధనాఢ్యుఁడు తండ్రియుఁ బుత్రమోహవి
భ్రాంతి సమస్తశాస్త్రవిదు బ్రాహ్మణునొక్కని గాంచిమ్రొక్కి య
త్యంతధనంబొసంగి వినయంబునఁజెప్పెను బుత్రవృత్తముల్ 144
చ॥ అదివిని బ్రాహ్మణుండును మహాత్ములతోఁడవిచారణంబు స
మ్మదమునఁజేసి నిశ్చితముఁ బొల్పుగఁదెల్పెను శంకరాజ్ఞచే
నుదయముగాంచి సర్వవిపదుద్ధతిమాన్చి విరించిశార్ఙ్గభృ
త్త్రిదివవరేణ్యసేవ్యమయి దివ్యమహామహిమాలవాలమై 145
క॥ వృద్ధాచలమనఁగలదిల। వృద్ధజనాకీర్ణమగుచు విషగలనిలయం
బిద్ధగతిభుక్తిముక్తులు। సిద్ధించును వత్సరంబుసేవించినచోన్॥ 146
తే॥ బ్రహ్మహత్యాదిపాపముల్ పాయునచట
అల్పదానంబుచేయ మహాఫలంబు
గలుగు నీలోకరక్షణకై యగస్త్యుఁ
డందుసేవించె శివుఁ జిదానందుఁడగుచు॥ 147
క॥ అచ్చటమణిముక్తానది। దుశ్చరితంబణఁగదోసి తొడరినభక్తిన్
బచ్చవిలుకానివైరిని। నిచ్చలుఁబూజింపవలయు నీవున్ సుతుఁడున్॥
క॥ దినదినము సుతుఁడు నీవును। మనసిజహరు చుట్టునూఱుమాఱులుపైఁగా
నెనిమిది ప్రదక్షిణంబులు। పనుపడఁగావింపవలయు భక్తిస్ఫురణన్॥
తే॥ అన్యకులుఁడైన బ్రాహ్మణుఁడైన నొక్క
శంభుభక్తునిబూజింపు సంతతంబుఁ

నీశ్వరార్పణమనస్స్థైర్యోర్వీగీర్వాణకృతాభిరామహోమధూమాంకు
తాంతరిక్ష వీక్ష్యమాణాఖండ పాండుర కాండభృన్మండలా దభ్రశుభ్రేత
రచ్ఛాయాచ్ఛటాచ్ఛురిత స్వచ్ఛతర పునరాయాతప్రావృడ్జీమూతవిభ్ర
మతాండవకేళీవిలోలశిఖండిప్రకాండంబుల వలనను గాండజాతషండ
వికాసలక్ష్మీవిమోచనంబులై జీవంజీవదంపతిమనఃప్రమోదకరంబులై
మందారకుందారవిందారి శేఖరశతానందసుందరీసుందర ప్రభాభాస
మానంబులగుచు బ్రహ్మాండకరండంబునకు వెండినిటిపోతఛాతిం దగు
పండువెన్నెలవలనను దపనహిమాంశువంశ సంభూతవిశ్వంభరాకాంతా
కాంతదంతావళశ్రవణకోటరబాధిర్యవిరచనానూనప్రభుస్థాన భేరీభయం
కరభాంకార రవాకలిత తదీయమాతంగతురంగశతాంగవీరభటోద్వేల
కోలాహలంబులవలనను శతపత్రతులసీదళపున్నాగకరవీరమాలతీచంప
కమాతులుంగంబుల నకలంకమానసాంబుజులై సహస్రనామంబు లుచ్చ
రింపుచు లక్ష్మీనారాయణోమామహేశ్వరపూజలొనరించు పుణ్యా
త్ములవలనను దుష్కృతాంధతమఃపటలనిర్భేదన దిగ్వధూటీసీమంత
సిందూరరజఃప్రశస్తతేజోవిరాజమానంబులగుచుఁ గన్పట్టు కార్తీక
దీపికాచయంబులవలనను గోభూహిరణ్యసాలగ్రామ కన్యాదానాదిదా
నంబులాచరించు వదాన్యులవలనను నత్యంతమనోహరంబులై యొప్పె
నాసమయంబున 24

సీ॥ కల్పకసంతాన కమనీయతరుచయం
బుద్యానవనములై యుండు నెచట
మందాకినీనామ మహితవిఖ్యాతిచే
విష్ణుపదీనది వెలసె నెచట
మొనసిజ్యోతిష్టోమముఖమహాయజ్ఞముల్
చేసినఘనులు వసింతు రెచట
గంధర్వసురసిద్ధ ఖచరకిన్నరయక్ష
సంతతుల్ రూఢి వతిశయించు నెచట

నట్టిస్వర్గంబు నివసితాహవపటిష్ఠ
శూరకుంజరవర్గం బుదారసార
ఘోరపరవీరభటరథకుంజరాశ్వ
దుర్గమం బొప్పు భాగ్యసంసర్గమగుచు॥ 241

సీ॥ జంత్రగాత్రంబుల శైలముల్ గరగించు
నప్సరోజనముల కాలయంబు
కలశాంబునిధిఁబుట్టి కప్పులేక చెలంగు
యుచ్చైశ్శ్రవంబున కుండునెలవు
కొండలఱెక్కలు ఖండించు మేటికిఁ
బ్రాభవంబొసఁగూర్చు రాజధాని
అచ్యుతాంశోదితుండైన ధన్వంతరి
సొంపుమై తెచ్చిన సుధకు ఠావు
మహితనీలప్రభాభాసమానచిత్ర
వరవరణసౌధయూథసుందరతరాల
యప్రశస్తము సన్మంటపప్రకాండ
గోపురము పొల్చు నమరావతీపురంబు॥ 242

ఉ॥ బాపురె యంచుఁ జూపరులు ప్రస్తుతిసేయఁగ నొప్పె లక్ష్మికిన్
గాపురమై సురేంద్రమణిగారుడరత్నహిరణ్యవిస్ఫుర
ద్గోపురమై విడూరభవకుట్టిమనిర్మలనర్మహర్మ్యమై
గోపుర మన్నఁగా వశమె గోతరుణీపతికైన వేడ్కఁ జేన్॥ 243

వ॥ అందు, 244

సీ॥ ఒకవంక మంజుఘోషోర్వశీహేమాది
నిఖిలాప్సరోవధూ నృత్యమెసఁగ
ఒకచాయగంధర్వనికరకిన్నరయక్ష
సంగీతవిద్యాప్రసంగమెసఁగ
ఒకమూలబలజంభవికటోగ్రపలలభు

గ్వజయాంకములు వందివితతి పొగడ
ఒకచక్కఁ సకలధర్మకథావిధానంబు
లవధానమున గురుం డానతీయ
గురుతరాభ్రమతంగజకుంభయుగళ
జన్మనోహరవృత్తశచీతుషార
కరముఖీ స్తన లిప్తసుగంధపంక
సరసరేఖాప్రశస్త వక్షంబు మెఱయ॥ 245

మ॥ శిఖిధర్మాసురపాశివాయుధనదశ్రీకంఠగంధర్వయ
క్షఖగామర్త్యశిఖాకిరీటఘటితాంచద్వజ్రముక్తాఫలా
ద్యఖిలామూల్యమణీఘృణిప్రకరనాట్యారంభపాదోజ్జ్వల
న్నఖుఁడై యుండె నిలింపనాయకుఁడు చింతారత్నపీఠస్థలిన్॥ 246

వ॥ ఇట్లు కూర్చుండి యాఖండలుండు తన్నృపకుమారాత్యుగ్ర తపోభంగప్రారంభమున, ఉత్సుకుండై కొండొకతడవు విచారించి॥ 247

ఆ॥ పురుషుచిత్తమనెడి భూరిచంద్రోపల
శకలమునకు జ్యోత్స్న చానవువ్వ
తెలియఁ బంచజనుని ధృతియనువల్లికి
వాయునిహతిగాదె వనితపొందు॥ 248

వ॥ అదియెట్లంటేని, 249

మ॥ భామారత్నము నూర్వశిం గని తపోభంగంబులం జెందినా
రామిత్రావరుణుల్, మహామహిము మేనాబ్జేక్షణం గూడి వి
శ్వామిత్రుండు సమాధినిష్ఠ తొఱఁగెం, జర్చించి వేఁడ్రి రా
సోమాబ్జాననయా తిలోత్తమకునై సుందోపసుందుల్ భువిన్॥ 250

వ॥ కావున, 251

కం॥ అమరీజాలములోనన్। జమరీవాలసమవేణి సౌందర్యోద్య
ద్భ్రమరీలోలేక్షణ వి, భ్రమరీతిం దనరు రమణి రంభయ కాదే॥ 252

వ॥ అక్కాంతం బనిచిన మదీయకార్యం బవార్యచాతుర్యధుర్యమై

తత్క్షణంబున సిద్ధింపఁజేయుమని వేత్రహస్తుల "రంభం దోడ్కొనిర"మ్మని
పనిచిన॥ 253

ఉ॥ వారు "మహాప్రసాద" మని వందనముల్ ఘటియించి యేగి వి
స్ఫారమహేంద్ర నీలవరచంద్ర శిలాప్రతిభాప్రభాసమా
నారుణరత్న సంఘనుయహర్మ్యతలంబున యక్షసూనుతో
వారకజూదమాడు శుకవాణిని రంభనుగాంచి వేడుకన్॥ 254

వ॥ ఇట్లనిరి॥ 255

క॥ "రంభా! హారాంచితకుచ, కుంభా! లసదూరుహాసితకోమలరంభా
స్తంభా!వీక్షణజితమృగ,డింభా!మాపలుకువినుము దృఢతరభక్తిన్

ఉ॥ దేవకులాధినాయకుఁడుదిక్పతి మౌళిచిరత్నరత్నశో
భావృతపాదపంకరుహుఁ డవ్వలిమలీల సుధర్మయందు సం
సేవితరీతినుండి నినుఁ జిత్తమెలర్పఁగఁ బిల్వఁబంచినన్
దేవరయాజ్ఞఁబూని యతితీవ్రతవచ్చితి"మన్న వేడుకన్॥ 257

వ॥ విని వికసితవదనారవిందయై డెందంబున నమందానందంబు
నందడింప నిజమనోహరుండగు నలకూబరునితో నిట్లనియె॥ 258

క॥ "నలకూబర! నను సురపతి
కొలువునకుంబిలువఁబంచె గురుమతిఁబోవన్
దలఁచితి, నే నట్టుపోయిన
బలువిడియేపనికి వేడ్కఁ బంచునొ వేగన్" 259

వ॥ అనిన విని యత్యంతమోహావిభ్రాంతచేతస్కుండై నల
కూబరుండు రంభకిట్లనియె॥ 260

సీ॥ "కమలాక్షి!నీచూపుగమితోడసరిఁబోర
దర్పకు బాణముల్ తలఁకుఁగాదె
విమలాస్య!నీమోమువీక్షించిచూడంగ
సంపూర్ణచంద్రుండు జంకుఁగాదె
ఛిలుకలకొలికి!నీపలుకులుతో వాదింపఁ

జిలుక లేకాలంబు నులుకుఁగాదె
నీలాభ్రవేణి! నీనెరులతో జగడింప
హింగోళములు భయంబందుఁగాదె
యిట్టినినుఁబాసి సుధాటి కెట్టులోర్తు
పర్వచంద్రుని కేనెట్టు భంగపడుదు
చిలుకపలుకుల కేరీతిఁ గలఁగకుందు
అళులచేనెట్టు కాలంబు నపనయింతు”॥ 261

కం॥ అని సంమోహ భ్రాంతిని
దనుఁబల్కెడి ప్రియుని విరహతాపంబాఱన్
గనుఁగవలనవ్వులొలికఁగ
వనజాననయిట్టులనియె వాక్ప్రౌఢిన్॥ 262

తే॥ “కాంత! నినుబాసియుండినయంత నిమిష
మబ్ద మబ్దముయుగమును నయ్యుగంబు
తనరుఁ గల్పాంతమయి కాన తడయ నేల
పోయివచ్చెద దయయుంచు భూరిగతిని”॥ 263

వ॥ అనినసలకూబరుండిట్లనియె॥ 264

సీ॥ “పండ్లుగొఱ్ఱుచునుండు బాలకీరములతో
బద్మాక్షి! యేమంచుఁబలికెదొక్కొ
కన్నులెఱ్ఱఁగఁజేయు కలకంఠములతోడ
ఘనసారగంధి! యేమనియెదొక్కొ
వైషమ్యగతినున్న వనజాస్త్రశరముల
తోడఁ జేడియ! యేమిచెప్పెదొక్కొ
మటగప్పుచువచ్చు మలయానిలంబుతో
సీమంతిని! యేమిచెప్పెదొక్కొ
నన్ను నేఁచంగవలదని సన్నుతించి
మీనకేతనుశ్రీపాద మానవెట్టి

పోయి వేవేగరమ్ము సంపూర్ణపూర్ణ
మానిశాకాంతవిభ్రాజమానవదన!" 265

వ॥ అనినఁ బ్రియునకుఁ బ్రియంబుదోఁప రంభ యిట్లనియె॥ 266

క॥ "చిలుకల గూటన్ వేయుదు। కలకంఠుల నడవిపాలుగాఁ జేతున హా
వలరాజుశరంబులకున్ । వెలచేసి శమింతు, గాలివేగ మణంతున్ ॥ 267

క॥ అటుగాన నీదుమదిలోఁ
గొటిలకయుండు,, మని చెప్పి ప్రియమలరారన్
దటుకునఁ గంకణఝుణఝుణ
పటురావములొలయ మ్రొక్కి పాణియుగము చేన్॥ 268

ఉ॥ రీవిదలిర్ప నిట్టులఁ బటీరసుగంధి తగంగ మ్రొక్కినన్
వావిరి గుబ్బి యెత్తి కరుణన్ మనసారఁగఁ గౌఁగలించి సం
భావనఁ జేసి వీడ్కొలుప బంధురహాసవిభాసితాస్యయై
జీవనజాయ తేకణాలు చిత్తమెలర్పఁగఁ దన్నుఁ గొల్వఁగన్॥ 269

తే॥ మందయానంబుతోడ నామందయాన
యంతిపురమున కేగి యత్యంతహర్ష
మేర్పడఁగ వేడ్కమైఁ దాను నిందువదన
లలరఁ బన్నీటఁ బాలుపొంద జలకమాడి॥ 270

ఉ॥ రంగుమెఱుంగుబంగరు చెఱంగుల-చీని సుణాంగు గట్టి చ
క్కం గనుసోగలందు నెఱిఁగాటుక రేకలు దీర్చి కీల్జడన్
జెంగలువల్ ధరించి ముఖసీమ మృగీమద రేఖదీర్చి చ
న్నుంగవమధ్యభాగమున నూతనహారములన్ ఘటించి యు
ప్పొంగుచుఁ బైఠిణీరవిక పొల్పుగఁ దాల్చి ముదం బెలర్పఁగన్॥ 271

క॥ మాణిక్యమండితోజ్జ్వల, వీణామర్దనముఖ ప్రవిమల మనోజ్ఞా
నూనసుసాధనసంచయ, పాణులగుచుఁ గొంద ఱోలిఁ బఱతేరంగన్

వ॥ అచ్చటఁ గదలి, 273

* రంభ యింద్రసభకు వచ్చుట. *

సీ॥ తనయానగాంభీర్యమునుగాంచిగజములు
లీలతో నిద్దుర లేక యుండఁ
దనయూరుయుగముతోఁ దారొక్కనియరఁటులు
పరఁగంగ నాకులపాటునొందఁ
దనవృత్తగురుపయోధరకుంభములుగాంచి
చక్రములోజడవృత్తి సంభ్రమింపఁ
దనకన్నుఁగవఁ గాంచి తలఁగిసారంగముల్
భూరివనస్థలిఁ బూరిగరవఁ
దనదుమోహనమూర్తి సాంద్రగుచి రేఖఁ
గాంచికనకంబునీరుగాఁ గరఁగుచుండఁ
దనదుముఖకాంతిఁగనుగొని తామరసము
లులికితమ్ములనంగను గొలిచియుండు॥ 274

సీ॥ కమనీయతపనీయకరకంకణధ్వనుల్
ఝుణఝుణఝుణఝుణఝుణయనంగ
మాణిక్యనిర్మితోడ్యాణఘంటాతతి
ఘుణఘుణఘుణఘుణఘుణయనంగ
లలితతాటంక కలాపకాంతిచ్ఛటల్
ధగధగద్ధగధగద్ధగయనంగ
గురుపయోధరకుంభవరణాంశుకప్రభల్
నిగనిగన్నిగనిగన్నిగయనంగ
జనియె సురపతియాస్థానసదనమునకు
లలితమన్మథసామ్రాజ్యలక్ష్మియనఁగ
నెనఁగఁజరియించు శృంగారరసమనంగ
రమ్యకుచకుంభ లాస్యసంరంభ రంభ॥ 275

క॥ అనిమిషనగసమకుచయుగ
నినిమిషలోలాయతాక్షి నాశ్చర్యమునన్

గనుగొనుసురకోటులకపు
డనిమిషభావంబు సౌఖ్యమాపాదించెన్॥ 276

మ॥ చని వేవేగ జొహారుచేసి తనలాస్యప్రౌఢి నద్దేవసా
ధునకుం దేటపడంగఁజూపి విలసత్తోషాంచితస్వాంతయై
వనజాక్షీతిలకంబునిల్వఁ గని నవ్యస్మేరసంపూరితా
ననుఁడై యిట్లనె లేఖనాయకుఁ డనూనస్థైర్యవాగ్గుంభనన్॥ 277

ఉ॥ "హాసముచేయు నంచగమి యానము, చిల్కలపిండు కఠరా
భ్యాసముచేయుఁబల్కు లల బంతుల గంతులణంచు గుబ్బలు
ల్లాసము మాన్పుఁ గెంపునకు లాలితభూరిసుధాధరోష్ఠ మో
హాసరసీరుహాంఘ్రియుగ! యొప్పఁగ నీసరిఁబోల్ప శక్యమే॥ 278

క॥ అండజయానా!నీపా। లిండులుతలపోసిచూడ లీలహసించెన్
బెండుల కడానిబంగరు।కుండల మారేడుపండ్లఁ గొండలనెల్లన్॥ 279

క॥ నీచతురత నీలాస్యము।నీచక్కదనంబు సొబగు నీయౌవనమున్
జూచితిమే!కలలోను।నేచంద్రాననలయందు నిభరాడ్గమనా!॥ 280

సీ॥ అతివ! నీకొప్పుకప్పరసిభయంబంది
రహిఁ నీలములు తృణగ్రాహులయ్యె
అంబుజాతాక్షి!నీయూరుతీరుతలంచి
భోగికులంబెల్లఁ బుట్టకెక్కె
కోమలి! నీచూపుకోపారసితలంకి
హరిణసంచయమెల్లఁ నడవిఁజేరె
ముదితాలలామ! నీమోముగోమీక్షించి
నీరజాతంబులునీటఁగలసె
నవలతాతన్వి! నీదుయానంబుగాంచి
మత్తగజములు నెమ్మోములెత్తమఱచె
ఏమిచెప్పుదు నీసాటియిందువదన
యహహా! పదునాల్గులోకంబులందుఁగలదె॥ 281

వ॥ అనిపలికిన నక్కలికిచిలుకలకొలికి కులుకుపలుకుల నమృ
తంబుచిలుక మొగంబున మొలకనవ్వు లొలుక సురవల్లభునితో
నిట్లనియె॥ 282

క॥ "దేవర! ననుబహురీతుల। వేవర్ణింపంగనేల వినుఁడీ మీ సం
భావనచే సర్వగుణ। ప్రావీణ్యముఁజెందఁగంటి భద్రస్ఫూర్తిన్॥ 283

వ॥ నన్నుఁబిలువఁబంచిన కారణం బేమి" యనిన నద్దేవతాసార్వ
భౌముం డిట్లనియె,॥ 284

సుగంధి॥ "రాజశేఖరుండనంగ రాజుపొల్చు భూమి నా
రాజశేఖరాత్మజుండు రాజితప్రకాశుఁడై
రాజశేఖరుంగుఱించి రమ్యనిష్ఠచే సుధీ
రాజశేఖరుల్ గణింప రత్నగర్భనుండెడిన్॥ 285

వ॥ అటుగావునఁ దదీయకార్యనిర్వాపణావార్యచాతుర్యగాంభీ
ర్యలావణ్యతారుణ్య కళావిభ్రమ విలాసలక్షణ విచక్షణవగు నిన్నుఁ
బిలువఁబంచితి, నీకుఁదక్క వేఱొక్కచక్కెరబొమ్మచేఁ దత్ప్రయో
జనం బసాధ్యంబు గావున మదీయవచనంబుఁ దప్పక తపోభంగంబు
సేయవలయు, నీనేర్పుచూతముకదా? ఆగోత్రాకాంతపుత్రుండు పారి
యాత్రగోత్రపరిసర వనాంతరంబున నున్నవాఁ"డని పలికి మఱియు
నిట్లనియె॥ 286

క॥ "చంచలనయనా! యిప్పని। కొంచెంబనిమదినిజూడకుము, యెట్లనినన్
చాంచల్యరహితధైర్యో। దంచితహృత్సాహసుం డతండు తలంపన్॥

—రంభను "శతకవచునితపస్సుభంగముచేయు" మని
యింద్రుఁడుంపుట.—

వ॥ అనినవిని రంభ నూత్నరత్నకంకణఝుణంఝుణక్వణనశస్త
హస్తతలసంఘటితాంశుకపయోధరకుంభయై శుంభత్సంరంభంబుతో
జంభవైరికిట్లనియె॥ 288

సీ॥ "ధారుణీధరములనీరుగాఁగరఁగించు

నొకపాటచాలదే యుక్తచరిత!
మించిదారువు లంకురించునట్టులఁ జేయు
నొక మాటచాలదే యురుగుణాఢ్య!
వలరాజునైనను వలలఁబడం జేయు
నొక చూపుచాలదే ప్రకటధైర్య!
మునిసమూహము నెల్ల మోహింపఁగాఁ జేయు
నొక నవ్వుచాలదే యుగ్రచరిత!
గీ॥ పద్మజముకుందహరులకు భ్రాంతిసేయు
నొక్క నాట్యంబుచాలదే యోగివినుత!
రాజనందనుఁడన నెంత రంభకిట్లు
తృణము మేరువుగాఁ జెప్పనేల దేవ! ॥ 289

చ॥ విరసములైనపండ్లు సువివేకముగల్గనివానియొండ్లు సం
గరమునఁ గానివిండ్లు బలుకమ్మనినిద్దపుఁదావి లేసిమే
లరవిరిచెండ్లు చక్రములనందముఁ జెందనిబండ్లు పూరుషుగ
బారివశుఁ జేయ లేనివిరిబోండ్లు సురేశ్వర! యేలమెన్నఁగన్ ॥ 290

క॥ మగవాని వశునిజేయని।మగువల సౌందర్యసౌకుమార్యము లేలా
పొగడంగన్నులుచన్నులు। మొగముందగురూపమాటబొమ్మకు లేవే॥
వ॥ అనిన నింద్రుండిట్లనియె॥ 292

సీ॥ "అలనారదస్ఫూర్తి గలఁగ దేభామ! నీ
యొప్పారుకీల్జడ హొయలుచూడ
పుండరీకస్ఫూర్తి పొలియదేకొమ్మ! నీ
తెలివాలుగన్నులు తేరిచూడ
అత్రేయవిస్ఫూర్తి యణఁగదే చాన! నీ
సొగసైననగుముద్దు మొగముఁ జూడ
పర్వతవిస్ఫూర్తి పాయదేరమణి నీ
బిగువైన వక్షోజయుగముఁ జూడ

రాజనందనుఁడనెంత రాజముండ
లాస్య! త్రైలోక్యమోహనంబైననీదు
మూర్తి గనినంత నేవశవర్తి యగుచు
దాసుఁడై కొల్చియుండఁడే తపముమాని 293

వ॥ అనియునుంగాక, 294

క॥ పాటలగంధీ! యమృతపుఁ। దేటలనంబరఁగునీదు తియ్యానిసాలపుం
బాటలముద్దులమాటల। నాటలనాకొమరుమనముహరియింపు వెసన్॥

తే॥ సనత గోరంతయాలస్యమునకుఁ దలఁచి
చూడఁ గొండంతపని చెడుసారిదివిన వె
జగతి "నాలస్యమమృతంవిషం" బనంగఁ
గాన వేవేగఁ గదలుము కమలనయన!"॥ 296

వ॥ అనిపల్కి కల్పకల్పితానల్పాకల్పచిత్రాంబరామూల్యమా
ల్యాదులు బహుమానంబుచేసి పంచిన మించినవేడ్కనచ్చంచలేక్షణక
టాక్షాంచలంబుననవ్వునివ్వటిల్లహల్లకపాణులుందానునుదక్షిణంబకదలి.

ఉ॥ నందనపారిజాతసుమ నవ్యసుగంధధురీణుఁడై జనా
నందమిళిందబంధుర నినాదలసత్స్వరదీర్ఘికోర్మికా
బృందవినిర్గతామల కృపీటకణాతిశయావకీర్ణుఁడై
మందకురంగవాహనుఁడు మార్గపరిశ్రమమొల్లఁబాపఁగన్॥ 298

వ॥ భూలోకంబునకేతెంచి మాల్యవద్వృష్యవద్రుమక్షవద్ధిమ
వంతంబులుగడచి గంధమాదనహేమకూటమహేంద్రశుక్తిమంతంబులు
చూచుచుఁ దన్నికటప్రకటలవంగమాతులుంగలుంగతుంగనారంగనారి
కేళనాగపూగచంపకచందన మాకందమాలతీకుటజకుద్దాలతాలహిం
తాలతమాలకేతకీవనంబులవీక్షింపుచుఁ దన్మధ్య సల్లలితోత్ఫుల్లహల్లక
కుముదకువలయబిసప్రసూననిష్యందమానమకరందపానానంద భృంగీ
సంగీతవిద్యాప్రసంగరంగత్సరోవరంబులు గనుంగొనుచు నమందానం
దంబు డెందంబునం గ్రందుకొనఁ జనిచని, 299

ఉ॥ కాంచిరి దేవకాంతలు వికస్వరభాస్వరనీరరుడ్వనీ
చంచలచంచరీకకుల ఝుంకృతినాదసముల్లసర్ఝరీ
సంచయకూటఝూటతట సంజనితోత్కటభూజరాజశా
ఖాంచలసన్నిగూఢ లసదంబుజమిత్రము పారియాత్రముఁ॥ 300

వ॥ కాంచి తదుపకంఠసల్లలితపల్లవవిచిత్రచారుకోరకరాజమాన ప్రసూనశలాటుఫలగుళుచ్ఛ లతావితానవిభ్రాజితమందారకుందచందన సాలరసాలతమాలఖర్జూర నారంగనారికేళపున్నాగ చంపకవకుళకుద్దాల మాలతీమధూకసల్లకీభల్లాతకజంబూప్రముఖ నిఖిలతరుపుంజరంజితంబగు వనంబుప్రవేశించి కలకంఠపంచమస్వనంబులు కేకుల కేకారవంబులు కలరవకలరవంబులు హిందోళఝంకారనినాదంబులు బకకోలాహలంబులు శుకరుతంబులు శారికాకూజితంబులు మరాళమధురమణితంబులు చెవుల పండువులు సేయఁ గొంతతడవు విశ్రమించి చిత్తంబున నిట్లని వితర్కించె. 301

క॥ సురపరివృఢుసంముఖమున। బరువడిపంతంబులాడి పఱతెంచితినే
నఱలేక వీని విభ్రమ। పగవశుఁగాఁ జేతుననుచు బహుభాషలచేఁ॥

క॥ నాచన్నులగమకంబును। నాచక్కని మొగములీల నాసుందరముఁ
నాచాతుర్యము బాగును। సూచింపఁగఁ దెలియునిచట సురుచిరఫణితిఁ

చ॥ "రమణులలోనఁ జక్కనిది రంభ" యటంచనిపల్కు దేవతా
రమణునికల్కిపల్కునకు రమ్యత వన్నియవెట్టినట్లుగా
రమణ మదీయవిభ్రమవిలాసకళామహిమంబుచే మహీ
రమణకుమారు నాదువలలంబడఁ జేయుదు నన్నిభంగులఁ॥ 304

ఉ॥ రాజకుమారు నెమ్మనము రాజితవజ్రగిరీంద్రతుల్యమై
యోజఁదలిర్చు నిశ్చలతనొందిన గ్రావముచేసి యంతటఁ
దొమ్మిజముచేసి సత్ఫలముగాఁ దగఁ జేసి సలీల నూనమై
రాజిలఁ జేసి చారుమకరందముచేసి కరంతు నీరుగఁ॥ 305

కల్లో? మీనాక్షి ప్రత్యక్షమయ్యె మాకు॥ 230

1908 సం॥ నవంబరు, డిశంబరు (అభినవసరస్వతి)

మీనాక్షి (హితవచనములు)

ధర్మశీలురగు సుర్వీగీర్వాణులారా! ప్రబోధినీదుర్భాషాశ్రవణమున నిరుత్సాహులుకాకుఁడు. అది మొదలే యఘశాలప్రబోధిని. అట్టికిల్బిషాలయముల మేల్కొలుప వచ్చినది యేమి మెఱుఁగ కెట్లూరకుండు? మెఱిగి మెఱిగి నోరు నొప్పిలేచి యదియే యూరకుండు. అంతియేకాని సంతతనిద్రాణులగు స్వర్ణకారుల మేల్కొలుపునని యనుకొనకుఁడు. ఒకవేళ మేల్కొలుపునే చూడఁడు, మేల్కొని వారుచేయునది యేమి? కులాధికులగుదరనియా? కుక్కతోఁక చక్కఁగ నిలిచినఁగాని కులాధికులు వీరలగుట? వాండ్రను గామాక్షి యభయమిచ్చి ప్రోచుననియా? కళవళమందుచున్న వారు. లేదులేదు; వట్టిమాట. వాండ్రల్పసంతోషులుగాన నట్టి హాస్యాస్పదములగు మాటలు వ్రాసికొనిరి. కామాక్షియన మద్భిన్న గాదు. భక్తవత్సలనగు నేన బహురూపధారిణినై యనేకదివ్యస్థలముల ననేకనామములతో వెలసియుందును. అట్లు కామాక్షి మద్భిన్నరాలై యావైధేయులకు వరప్రదాత్రియేయగువరుసకుఁ బ్రసిద్ధతదాలయులై తద్వ్యక్తిం బూజింపరానిండు. వీరిగతి గనఁబడును......ఆ కలాదుఁ డెట్టును వేసి చేపనుగుంజినలాగు ప్రబోధినీమూలమునఁ జల్లనిమాటలుచెప్పి బత్తుల సర్వస్వముఁ హరించుచున్నవాఁడు. తనూర్ధ్వశిరోమణుల కిప్పుడు జ్ఞానమురాదు. "తడిసికాని గుడిసెఁగప్పరు" "వెరుఁగుటవిఱుగుటకొఱకే" యని వాండ్రయూహలు. పెరిఁగినకొలఁది కడగాఁబోయెడిది మీఁదవేసికొని చివరకుఁజెడిపోవుటయేకాని లాభమేమియులేదు. చావుతెలివి లావుపుట్టునని వీండ్రు మీనభిత్తిలక తిరుగఁబడుటయెల్ల ననర్థసంప్రాప్తికే కాని మేలుకాదు. సూర్యోదయప్రభృతి సుత్తెదెబ్బ కిరవగు పనిదుకాణములే వాండ్ర సంఘకార్యస్థానములఁట, అచటికి మనవాఁ డెందుకో యరిగెనఁట, అంతమాత్రముననే వాండ్రమువ్వెయంత్రయుఁ గర్చాయెనఁట, ఒకవేళఁ దాఁ బైనుండివచ్చునెడ మార్గమధ్యమునఁ దటస్థించినను మనవాఁడాయిల్లు "దుష్టందూరేవివర్జయేత్" అని తొలఁగవేసియే రావలసినదికాని శ్లో॥ "ఆన్వీక్షుకీం చాత్మవిద్యాం వార్తారంభాంశ్చలోకతః। ఇంద్రియాణాంజయేయోగం సమాతిష్ఠే ద్దివా నిశం॥" అనునార్యోక్తి జ్ఞప్తికివచ్చి వార్తాఖిజ్ఞానమునకై లోపలం బ్రవేశించె. ప్రవేశించి తనపనిఁ దాఁ జక్కపెట్టుకొనెఁ గాని తనపూర్వోత్తరము లడిగి తెలిసికొనకుండ నాయింటియొడయని నోరేమైనఁ గట్టివేసెనా? లేదు.

అట్టిచో నది శూద్రాకారమెట్లగును. ఐతే నావిద్వద్భూసురుఁజూచినంతనే వెలవెలఁబోయికాఁబోలుఁ బాపమాగృహస్థుఁ డొక్కమాటయైన నడుగఁజాలఁడాయె. ఏదియడుగఁదోఁచకున్నను నొక్క పేరుమాత్ర మడుగఁదోఁచెఁగాఁబోలు. అడిగిన నుడువకుండుటకు మనవాఁ డెంతయు భయపడువాఁడుకాఁడు. భయపడువాఁడు పలుమందికమసాలులతో బద్ధవైరమేల పెట్టుకొను? పేరడిగినఁ బురుషోత్తముఁడని చెప్పెఁగాని మాఱుపేరుఁబెట్టుకొనలేదు. ఆపృచ్ఛకుఁ డితరసంగతులెవ్వియు నడుగకున్కిచే నన్నిటికిం గొలికిపూసవలె బహ్వర్థదాయకమగు నొక్క పేమాట జవాబుఁజెప్పెను. అర్థజ్ఞానశూన్యులగు నగసాలు లదిగనుగొనలేక యభిధానము దాచెననియభిప్రాయపడిరి. ఐనను నామనీషి యది భవనమని యంతఃప్రవిష్టుఁడయ్యెఁగాని నిజమున కట్లు పోఁగూడ నిదే. శ్లో॥ "యన్మనీషిపదాంభోజరజఃకణపవిత్రితం తదేవభవనం సోచే ద్భకార స్తత్ర లుప్యతే"॥ పండితులపదధూళిపడి పవిత్రతమైనదే భవనము గాని లేనిచో నది భకార శూన్యంబగు. ఈపండితుఁడువచ్చినందు కింతకండ్లుమండి యిట్టిపిచ్చివ్రాఁతలువ్రాసి కొన్నవాండ్రు మఱియొక పండితునిరాకమాత్ర మభిలషింతురా! పండితాగమములేని దానికి భవనత్వసిద్ధియెట్లగు? ఐతే నది కమసాలపండితులకే గమ్యముకాని యన్యులకుఁ గాదుకాఁబోలు నిజమునిజము. ప్రబోధినిలోఁ దమసభల కన్యులు రాఁగూడదనికూడ నొకచో వ్రాసికొనిరి. అన్యులరుదెంచినఁ దమగుట్టుబైటబడుననియో, లేక పరిహాసముఁ జేతురనియో, యెద్దియో పెద్దయనుమానమొక్కటున్నయది. ఎప్పటికిని గళంకులు వివిక్తస్థానమే వెదకుచుందురు. పోనిండు, మనవాఁడు శూద్రాకారమున నే యుండెగ నందము. అట్లగినను దప్పుకాదు. పూర్వము సుప్రశిద్ధనాములగు పండితులును ప్రభువులును శూద్రాచారులై వర్తిలుచుంట సుప్రసిద్ధము. ఆధునికులగు నిజాం మొదలగు నవనీశులయందును దదాచారము గనుపట్టుచున్నయది. ఇతరవిషయములవ్రాయునపుడు క్రిందఁ దమపేరులుప్రచురించుకొనుచుఁ బరదూషణమువ్రాయునపుడు ప్రచురింపభయం పడువాండ్రె నామకులగుదురుకాని యంతమాత్రమున కాఁధరుఁ డనామకుఁడగునా? రేమళ్లెగ్రామంబునఁ దనుపుఁ దాంబూలప్రదానం బొనరింప నీయని విశిష్టాద్వైతవిద్వాంసునిపైవ్రాసినయాక్షేపమందేమి పితండపువాది విరుద్ధపువ్యాజ్యంబనివ్రాసినవిషయమందేమి మఱికొన్నిదూషణవ్యాసములయందేమి యెరిపేరులైన వెళ్లఁబెట్టిరేమోచూడుఁడు.

చ॥ మతిచెడి కొన్ని మాసములుమాత్ర మెవ్వరొ లిఖియించి యంతటన్
బ్రతిపదఖండనల్ గలిగి భాసిలుచుండిన నాదువ్రాతకున్
బ్రతిలిఖియింపలేకొ, పెర భావమెకల్గియొ, తత్ప్రబోధనీ
పతి ననుగూర్చి యొక్కటియు వ్రాయఁడు పాపము, తిట్టువ్యాసమున్॥

శా॥ ఈశ్వర్యంఘ్రిసమర్చనాదరమతిన్ హేరాళమాధారలో

అందుపైన మ్మపూర్వపక్షముల సమర్థించుకొనఁగలిగినగదా వెళ్లబెట్టుటకు? ఎవరితగాదా యేమిలేని స్వమలోద్రేకపువ్రాతలలోమాత్రము యల్లయాచార్యులనియుఁ, బుల్లయాచార్యులనియు నెవ్వియో వ్యర్థాభిఖ్యలు వ్రాసికొనిరి. మనసరస్వతిలో నెప్పుడయిన వ్యాసకర్తలపేర్లు దాఁచఁబడెనా? ......ఈప్రకార మనామకత్వము తమయందే స్థిరపడుచుండ మరల మనవాని ననామకుఁడనుటకంటె యున్మత్తప్రలాప మేమున్నది. ఈ నమ్మత్తునుజూచి మంచివాండ్రందఱు నవ్వ మంచివాండ్రనుజూచి యున్మత్తుఁడు నవ్వును. వీండ్రకు వాఁడున్మత్తుఁడు గాఁగనఁబడ వానికి వీండ్రున్మత్తులు గాఁగనఁబడుదురు. నీచవర్ణులకు బ్రాహ్మ్యధర్మములవడుట దేశమునకు క్షేమంకరము గాదనికి మనవాఁడు మద్రాజచేఁ దద్గర్వనిర్వాపణముకై కంకణముగట్టినాఁడు. తొల్లి నొక శూద్రుని తపశ్చర్యవలనఁ బ్రాహ్మణసూనున కకాలమరణము సంప్రాప్తముకా దాశరథి యాతనితలదునిమి బాలుని సజీవితుంజేసియుండఁడా? "విధవముండకు దండముఁ బెట్టిన నన్నుఁ బోలిబ్రతుకు" మన్నట్లు వీండ్రకు విద్యాసంపదలు పూర్వముండినఁగదా యిప్పుడభివృద్ధియగుట. ఆహా! యిదిమూడ గగనారవిందమున సురభిత్వముఁ సాధించినట్లు యున్నది. మీరలెల్ల రాస్తికబుద్ధిచే స్వధర్మపరులగుచుఁ బరతత్వముంభజించుచుండుడు. అందుపై మీ కీదృగ్దుర్మార్గజయం బఱచేతిలోని యుసిరికాయవై యుండు. వెంటనే వీండ్రపొడ వడచివైవంజాలియు నీపొంగిపాటింక నెంతవఱకో చూతమని మిన్నకుంటిని. పొంగికాని క్రుంగదు. ఈజాల్ములు మేమయెక్కువని వాఁగినమాత్రమున మన కేమిలోటని మీలోఁ గొందఱుపేక్ష సేయుచున్నట్లున్నారు. అట్లుచేయవలదు. ఉత్కృష్టవర్ణు లపకృష్టవర్ణధర్ములైనను నపకృష్టవర్ణు లుత్కృష్టవర్ణధర్ములైనను దేశమునకుఁ జేటువాటిల్లును. కావున నావిషయమున దిగి పనిజేయుచున్న మనవానికిఁ బదుగురును సహాయులైవర్తిలుచు జయమునకు నిరీక్షించుఁడు. పట్టినపట్టువీడకుఁడు. భగవన్నామమున్ మరవకుఁడు.

? విశ్వబ్రాహ్మణశబ్దఖండనమనఁ వేఱొక్క గ్రంథం బుపా

? 1909 సం॥ జనవరి, ఫిబ్రవరి, (అభినవసరస్వతి)

విశ్వబ్రాహ్మణఖండనం.

శ్లో॥ నటరాజమహం నత్వా భక్తానాం పరిపాలకం।
కుర్వేవాది విలాసార్థం విశ్వబ్రాహ్మణ ఖండనం॥

విశ్వబ్రాహ్మణఇత్యత్ర విశ్వశ్చాసౌబ్రాహ్మణశ్చ విశ్వబ్రాహ్మణఇతివా విశ్వం ప్రతిబ్రాహ్మణః విశ్వబ్రాహ్మణఇతివా విశ్వేనబ్రాహ్మణః విశ్వబ్రాహ్మణఇతివా విశ్వస్మైబ్రాహ్మణః విశ్వబ్రాహ్మణఇతివా విశ్వస్మాద్బ్రాహ్మణః విశ్వబ్రాహ్మణఇతి వా విశ్వస్య బ్రాహ్మణః విశ్వబ్రాహ్మణఇతివా విశ్వస్మిన్ బ్రాహ్మణః విశ్వబ్రాహ్మణ ఇతివా- నాద్యః కర్మధారయసమాసేన సమస్యమానయోః పదార్థయో రభేదసంసర్గ నియమస్య నీలోత్పలమిత్యాదౌదృష్టత్వాత్ ప్రకృతే తద్రీత్యాబోధస్య బాధితత్వేన బాధితార్థ విషయకజ్ఞానజనకత్వా ద్విశ్వబ్రాహ్మణ ఇత్యస్యాప్రామాణ్యాపత్తేః నద్వితీయః ప్రతిశబ్దసమభివ్యాహృతద్వితీయార్థ భూతకర్మత్వస్య షష్ఠ్యర్థ సమానయోగక్షేమతయాషష్ఠీతత్పురుషే దాస్యమాన సమాధానకత్వాత్ -నతృతీయః తృతీయా యాస్త్రయోఽర్థాః- "కర్తృకరణయోస్తృతీయా, ప్రకృత్యాదిభ్య ఉపసంఖ్యానం" మితిసూత్రవార్తికాభ్యాం కర్తృత్వం కరణత్వమభేదఇతి- ఏతేషాం మధ్యే కోఽర్థో యుష్మదభిమతః కర్తృత్వం వాకరణత్వం వాఽభేదోవా- నాద్యః విశ్వకర్తృకత్వస్య బ్రాహ్మణేబాధితత్వేన బాధితార్థవిషయకజ్ఞానజనకత్వాద్విశ్వబ్రాహ్మణ ఇతస్యాప్రామాణ్యాపత్తేః నద్వితీయః పూర్వోక్తయుక్తేః నతృతీయః కర్మధారయస్థలీయ సమాధానే నైవదత్తోత్తరత్వాత్- నచతుర్థః సూ॥ చతుర్థీతదర్థార్థబలిహితసుఖరక్షితైః రితిసూత్రోపాత్త పదాతిరిక్త పదానాం చతుర్థ్యాసమాసె కుండలాయాష్టాపదం కుండలాష్టాపదమితివ తృప్రకృతివికారస్యకారణత్వేన ప్రకృతే ప్రకతి వికారాభావాదశ్వఘాసాది స్థలఇవాత్రాపి చతుర్థీ సమాసస్యైవానుచితత్వాత్ నాపిపంచమః పంచమ్యా॥ జన్యత్వార్థకత్వేన విశ్వజన్యత్వస్య బ్రాహ్మణేబాధితత్వాత్పూర్వోక్తరీత్యావిశ్వబ్రాహ్మణఇత్యస్యైవా ప్రామాణ్యాపత్తేః నషష్ఠోపి, షష్ఠ్యర్థాః "కర్తృకర్మణోఃకృతి కృత్యానాం కర్తరివాషష్ఠి శేషషష్ఠి"సూత్రత్రయేణాగతాః కర్తృత్వం కర్మత్వం సంబంధసామాన్యం తేషాంమధ్యే కర్తృత్వంవా సంబంధసామాన్యంవా కర్మత్వంవా భవదభిమతః

నాద్యః విశ్వకర్తృకత్వస్య బ్రాహ్మణే బాధితత్వేన పూర్వోక్తయుక్త్యా విశ్వ
బ్రాహ్మణ ఇత్యస్యైవా ప్రామాణ్యాపత్తేః కించ తవ్యతవ్యానీయర్ప్రత్యయయోగే కృద్యో
గేవా కర్త్రర్థే షష్ఠీవిధానేన షష్ఠీసమాసస్యైవానుచితత్వాచ్చ నద్వితీయః - సంబంధ
సామాన్యమధ్యేజనకత్వంవా జన్యత్వంవా సంయోగోవా సమవాయోవా స్వరూపోవా
ఽవ్యాప్యత్వంవా కాలికోవా స్వాంతర్గతబ్రాహ్మణవృత్తి బ్రాహ్మణత్వాభావవత్వంవా-
నాద్యఃవిశ్వజనకత్వస్య బ్రహ్మభిన్న పదార్థేఽవిద్యమానత్వేన బాధితత్వాత్పూర్వోక్త
త్వాఽప్రామాణ్యాపత్తేః- నద్వితీయః పూర్వోక్తయుక్తేః- యదివిశ్వమస్యాస్తీతి పరి
పాల్యత్వేన విశ్వఃబ్రహ్మ, అర్శాద్యజితిమత్వర్థీయోఽచ్ప్రత్యయఃతజ్జన్యత్వస్యబ్రాహ్మణే
బాధితత్వాభావాన్నాప్రామాణ్య మిత్యుచ్యతే తదా ఇతరబ్రాహ్మణవ్యావృత్త్యర్థం
విశ్వేత్యుపరిస్థాప్య విశ్వబ్రాహ్మణ ఇతి ప్రయోక్తుస్తవకోవాలాభఇతిస్వయమేవ విభా
వయ, ఇతరేష్వపితజ్జన్యత్వస్య-సత్వాత్ నతృతీయః పూర్వవద్వ్యావృత్త్యసిద్ధేః ఇతరేష్వపి
విశ్వసంయోగస్యసత్వాత్ - నచతుర్థః "శ్లో॥ ఘటాదీనాంకపాలాదౌ ద్రవ్యేషు గుణ
కర్మణోః తేషుజాతేశ్చసంబంధ స్సమవాయః ప్రకీర్తిత" ఇత్యనేనావయవావయవినో
ర్గుణగుణినోః క్రియాక్రియావతో ర్జాతివ్యక్త్యోర్విశేషనిత్యద్రవ్యయోశ్చ సమవాయ
ఇత్యుక్తత్వేనసమవాయస్యవిశ్వాంతర్గత పదార్థప్రతియోగికత్వేపి యావద్విశ్వప్రతి
యోగిక సమవాయస్యైవా ప్రసిద్ధత్వాత్ - నాపిపంచమః అభావాదిస్థలఏవ తస్యనియ
మాత్ -నచషష్ఠోపి విశ్వత్వస్య కేవలాన్వయితయా విశ్వత్వావచ్ఛిన్న ప్రతియోగితా
కాభావస్యైవా ప్రసిద్ధేః-యది విశ్వనిష్ఠప్రతియోగితా కాభావవద్వృత్తిత్వ మేవసంబంధ
స్తథాచనా ప్రసిద్ధిరిత్యుచ్యతే తదానకోపిలాభస్తవ పూర్వవద్వ్యావృత్త్యసిద్ధేః-వచసప్త
మః బ్రాహ్మణస్యజీవాత్మత్వేన నిత్యేషుకాలికాయోగాదితి న్యాయేన కాలికసంబంధేన
విశ్వవిశిష్టత్వస్యబ్రాహ్మణేఽ విద్యమానత్వేన పూర్వవదప్రామాణ్యాపత్తేః- నచబ్రా
హ్మణఇత్యనేన బ్రాహ్మణత్వ రూపజాతివిశిష్టస్యైవబోధనా బ్రాహ్మణత్వమనుష్యత్వా
దీనాం శరీరనిష్ఠత్వా చ్ఛరీరస్యానిత్యత్వేన కాలికసంబంధేన విశ్వవిశిష్టత్వస్య బ్రాహ్మ
ణేబాధితత్వాభావాన్నాప్రామాణ్యమితివాచ్యం జన్యమాత్రస్య కాలోపాధిత్వమిత్య
స్యైకదేశిమతత్వాత్ - కించ- తాదృశరీత్యా విశ్వవిశిష్టత్వస్య శరీరేవిద్యమానత్వేపి
తవనకోపిలాభః

నాశ్వారంభితమై ముగింపబడె శాస్త్రార్థస్వరూపంబునకు 232

అపిచ, బ్రాహ్మణ ఇతి వాక్యస్య హి సమవాయసంబంధేన బ్రాహ్మణత్వాశ్రయబోధః-కింతు-స్వాశ్రయసుఖదుఃఖావచ్ఛేదకతాసంబంధేన తద్విశిష్టబోధః- అన్యథా బ్రాహ్మణస్య శరీరం బ్రాహ్మణస్య గృహమిత్యాదిప్రయోగాణామప్రమాణ్యాపత్తిస్తథాచ పూర్వోక్తరీత్యా విశ్వబ్రాహ్మణ ఇత్యస్యైవా ప్రామాణ్యాపత్తేః-నాప్యష్టమః ప్రకారః భవత్సు బ్రాహ్మణత్వం సాధయితుం ప్రవృత్తానాం భవతామనిష్టత్వాత్ - యదియుష్మాసు విద్యమానం షట్కర్మనిరతత్వాదిరూపబ్రాహ్మణ్యం నాస్మాభిస్సాధ్యతే, కింత్వపూర్వమేవ, తత్తదేవాస్మాభిః ప్రబోధినీపత్రికాయాం యూయం యాచ్ఞాజీవినో వయం కష్టజీవిన ఇత్యనేనైవ జ్ఞాపితం, తస్మాత్స్వాంతర్గత బ్రాహ్మణవృత్తిబ్రాహ్మణత్వాభావవత్వస్యాస్మాసు విద్యమానత్వే నాస్మాకమిష్టమేవేత్యుచ్యతే, తద్వ్రీహిస్థతండులసదృశయుష్మదభిప్రాయానుసారేణ కష్టజీవినాం కులాలాదీనాం యాదృశం బ్రాహ్మణ్యం తాదృశమస్మాభిరంగీక్రియత ఏవ-కిమర్థమయం కోలాహలః-తథాచైతాదృశ విశ్వబ్రాహ్మణశబ్దవాచ్యత్వస్య యుష్మాసు విద్యమానత్వేపి నాస్మాకం హానిః-న తృతీయః కర్తృకర్మణోః కృతీతి సూత్రే కృద్యోగ ఏవ కర్మణి షష్ఠీవిధానాత్ ప్రకృతే కృద్యోగాభావాత్ కర్మణి షష్ఠ్యా ఏవానుచితత్వాత్-న చ సప్తమః సప్తమ్యా అధికరణత్వార్థకత్వేన విశ్వాధికరణకత్వస్య బ్రాహ్మణే విద్యమానత్వేపి విశ్వేత్యస్యావ్యావర్తకత్వాపత్తేః-నాపి వయఃపక్షిణః శ్వానశ్శునకాః వయశ్చ శ్వానశ్చ విశ్వానః విశ్వానశ్చ బ్రాహ్మణాశ్చ విశ్వబ్రాహ్మణా ఇతి ద్వంద్వః-అల్పాచ్తరమితి సూత్రేణ విశ్వశబ్దస్య పూర్వనిపాతేపి తాపసపర్వతాతిత్యకారకస్థలే దోషవారణాయ ప్రవృత్తేనాభ్యర్హితంచేతి విశేషశాస్త్రేణ బ్రాహ్మణశబ్దస్యైవ పూర్వనిపాతే బ్రాహ్మణవిశ్వాన ఇతి రూపాపత్తేః-యద్యస్మాస్వభ్యర్హితత్వం నాస్తి, కింతు, తేష్వేవాభ్యర్హితత్వం, తస్మాన్న బ్రాహ్మణశబ్దస్య పూర్వనిపాత ఇతి బ్రాహ్మణవిశ్వాన ఇతి రూపాపత్తిర్నాస్తీత్యుచ్యతే, తదా శునకపక్ష్యపేక్షయా న్యూనత్వస్యైవ యుష్మాసు విశ్వబ్రాహ్మణ ఇతి శబ్దప్రయోగాత్పర్యవసితత్వాపత్తేః-నాపి విశ్వబ్రహ్మణోపత్యం పుమానితి తద్ధితవృత్తిః-తథా సతి వైశ్వబ్రాహ్మణ ఇత్యేవ స్యాన్నతు విశ్వబ్రాహ్మణ ఇతి-తథాచ భవత్సు తాదృశవ్యవహారాభావాపత్తేః-యూయం యాచ్ఞాజీవినో వయం కష్టజీవిన ఇతి లేఖనకర్తుస్తవ వయం బ్రాహ్మణాః కష్టజీవిత్వాద్యూయమను బ్రాహ్మణాః యాచ్ఞాజీవిత్వాదితి ఖల్వభిప్రాయస్స చ న సంభవతి

తే॥ బ్రాహ్మణంమన్యుఁడై యొకబ్రాహ్మణాగ్ర్యుఁ
బ్రతిఘటించిన కమసాలబత్తుచరిత
మల్లయాచార్యవిజయాఖ్య నలరునటుల
వ్రాసిప్రచురించితిని నంత వచనఫణితి॥ 233
తే॥ మఱియు బెల్లముకొండ రామాయసుకవి
పలికె * బ్రాహ్మణశబ్దవిచారమునఁగ

ప్రథమానుమానే కష్టజీవిత్వాదితి హేతోస్సాధ్యీభూత బ్రాహ్మణత్వాభావ వత్కులాలాది వృత్తిత్వేన వ్యభిచారః-సాధ్యీభూత బ్రాహ్మణత్వాధికరణావృత్తిత్వేన సాధ్యసామానాధికరణ్యరూపవిరోధశ్చాపరోదోషః-సాధ్యీభూత బ్రాహ్మణత్వవ్యాపకీభూతాభావ ప్రతియోగిత్వ రూపాసాధారణ్యంచాన్యోదోషః- "వర్షాసురథకారోగ్ని నాదధీ" తేత్రిశ్రుతిమూలక "వచనాద్రథకారస్యాధానేస్యసర్వశేషత్వా"దిత్యాది సూత్రవ్యాఖ్యానావసరే భగవతాభాష్యకారేణైతాదృశశ్రుతౌ విద్యమానరథకారశబ్దవాచ్యస్త్రైవర్ణికోవాఽన్యోవేతివిచార్య నబ్రాహ్మణః నక్షత్రియః నాపివైశ్యః నాపిశూద్ర ఇతిస్పష్టముక్తత్వేన సంకీర్ణసంకరజాతీయేషు రథకారేషు బ్రాహ్మణత్వరూపసాధ్యస్యావిద్యమానత్వేన బాధోపి-కించ-రథకారా అబ్రాహ్మణాః బ్రాహ్మణత్వవ్యాప్యషట్కర్మనిగతత్వాదిశూన్యత్వాదితి వక్తుంశక్యత్వేన సత్ప్రతిపక్షశ్చ-నచాస్మాకమపి షట్కర్మానివర్తంతే తస్మాద్యుష్మదుక్త బ్రాహ్మణత్వాభావ సాధక హేతోస్స్వరూపాసిద్ధత్వేన నాయంసత్ప్రతిపక్ష ఇతివాచ్యం-యూయంయాచ్ఞాజీవినఇతి భవతా లిఖితత్వేన యాచ్ఞాప్రతిగ్రహయో ర్భేదాభావాత్ప్రతిగ్రహస్య షట్కర్మాంతర్గతత్వేన యుష్మదుక్తస్యైవాపలాపాపత్తేః-ద్వితీయానుమానే ప్యేవమేవబోధ్యం-యది ప్రజ్ఞావానస్యస్మదీయానప్రష్టాన్సమాధానం దేయం.

ఇతి ధూళిపాళ సూర్యనారాయణశాస్త్రిణామంతేవాసినా పప్పు సీతారామ
శాస్త్రిణాకృతం విశ్వబ్రాహ్మణశబ్దఖండనం.

---

* 1910 సం॥ ఏప్రిల్, మే, (అభినవసరస్వతి)

బ్రాహ్మణశబ్దవిచారము.

బ్రాహ్మణశబ్దవిచారము.

లోకే జాతిం క్రియాం గుణం సంజ్ఞాంవా ప్రవృత్తినిమిత్తీకృత్య ప్రతిపాద్యప్రతిపాదకభావసంబంధేన శబ్దా అర్థేషువర్తంతఇతి స్థితం-యథా-గౌరశ్వ ఇతిజాత్యా

పాచకః పాఠక ఇతిక్రియయా శుక్లోగుణఇతి గుణేన జయ్యటః క్షైయట ఇతిసంజ్ఞయాచ ప్రవృత్తిః-ఏవంస్థితే బ్రాహ్మణశబ్దః కింజాతివాచీ యద్వా క్రియావాచీ ఉతగుణవాచీ అథవాసంజ్ఞావాచీ ఇతి అయమంశ ఇహవిచార్యతే

నతావజ్జాతివాచీ బ్రాహ్మణత్వజాతే ర్దుర్నిరూపత్వాత్ -కుతో దుర్నిరూపత్వమితిచే దుచ్యతే-కింబ్రహ్మముఖజత్వంబ్రాహ్మణత్వం యద్వాబ్రాహ్మణేన విధివదూఢాయాం బ్రాహ్మణ్యా ముత్పన్నత్వం యద్వాయజనాది షట్కర్మవత్త్వం అథవాబ్రహ్మజ్ఞానవత్త్వం- నతావదాద్యం ఇదానీం బ్రాహ్మణత్వే నవ్యవహ్రియమాణేషుబ్రహ్మముఖజత్వానుపపత్తేః-నద్వితీయం బ్రాహ్మణేనేతితృతీయాన్తశబ్దగత బ్రాహ్మణత్వస్య ప్రక్తస్య చైకైక్యేన ఆత్మాశ్రయాత్ - నతృతీయం అనుపనీతస్య అబ్రాహ్మణత్వాత్ శూద్రాదేరపి షట్కర్మాచరణేన బ్రాహ్మణత్వాపాతాచ్చ-నచతుర్థం బ్రహ్మజ్ఞానినాం జనకాదీనాం క్షత్రియాదీనామపి బ్రాహ్మణత్వాపత్తేః-ఏతస్మాన్న జాతివాచీ బ్రాహ్మణశబ్దః-నాపిక్రియావాచీ బ్రహ్మజ్ఞానస్యమానసిక క్రియాత్వేపి నబ్రహ్మజ్ఞానవాచీబ్రాహ్మణశబ్దః-బ్రాహ్మోఽజాతావితి వ్యాకరణ విరోధాత్ - అజాతౌహి బ్రాహ్మఇతి స్యాత్ - బ్రహ్మజ్ఞానిషుజనకాది క్షత్రియేష్వపి బ్రాహ్మణవ్యవహార ప్రసంగాచ్చ-నచేతఃప్రభృతితథావ్యవహరి ష్యామఇతివాచ్య మనాదివ్యవహార స్యైవప్రగాహ్యత్వాత్ నాపిగుణవాచీ శుక్లాదిగుణేష్వంతర్భావా ద్బ్రాహ్మణత్వస్య - నాపిసంజ్ఞావాచీ, నహికస్యచిద్వ్యక్తివిశేషస్యబ్రాహ్మణఇతి నామకృతం-ఇతిపూర్వపక్షే ప్రాప్తేబ్రూమః జాతివాచీబ్రాహ్మణశబ్దఇతి - బ్రాహ్మోఽజాతావిత్యనుశాసనాత్ బ్రాహ్మణోస్యముఖమాసీ దితిశ్రుతేశ్చ-నచశ్రుతావపి బ్రాహ్మణశబ్దోనజాతి వాచీతివాచ్యం బాహూ రాజన్యఃకృతఇత్యాదిక్షత్రియాదిపదసమభివ్యాహారసద్భావాత్ తర్హికాబ్రాహ్మణత్వజాతిరితిచే దుచ్యతే బ్రాహ్మణేః విధివదూఢాయాం బ్రాహ్మణ్యాముత్పన్నత్వమితి-నాత్మాశ్రయః తద్గతబ్రాహ్మణత్వస్యా ప్యేవంవిధత్వాదనాదిత్వాచ్చ ప్రవాహావతీ-హాంతర్హి అబ్రాహ్మణా ఏవవ్యాసశుక శౌనకఋశ్యశృంగాదయ ఇతిచేన్మైవంలోకాతిగ ప్రాభవానాంస్వాతంత్ర్యేణను తశ్చిన్నిమిత్తాచ్చ రీరపరిగ్రహేతి కంకృతవతాం దేహేనాత్మవిదాం వ్యాసాదీనాం చరితస్యయుగాంతరవిషయ స్యేహాముదాహరత్వాత్ - నహీదానీమయోనేర్వ్యయోనేర్వాజాతో మనుష్య ఉపలభ్యతే ఉపపద్యతేవా - భవంతుతే వ్యాసాదయో మహాత్మానః తథాపి కథంతేషాంబ్రాహ్మణత్వమితిచేద్బ్రాహ్మణ బీజప్రభవత్వాద్బ్రాహ్మణేన విధివత్సంస్కృతత్వా దీశ్వరేణానుగ్రహీతత్వాచ్చతేషాం బ్రాహ్మణత్వమితివిద్ధి - నచ యుగాంతరీయపురుషనిష్ఠమేవ బ్రాహ్మణత్వం కలియుగేప్యాశ్రయితవ్యమితి వాచ్యంయుగాంతరీయధర్మాణాంకలియుగధర్మాణాంచపార్థక్యాత్

ప్రకటన

READY FOR SALE!

విక్రయమునకుసిద్ధము!!



ఉమాపతివిజయము

ఇదియొక మనోహరమగు నవల. ఆంగ్లేయ కవిశేఖరుఁడగు షేక్స్పియరుచే వ్రాయఁబడిన "మర్చెంటు ఆఫ్ వెనీసు" అనుకథను ప్రధానముగ గైకొని యింక ననేకవిషయములఁ జేర్చి వ్రాయఁబడినది. ఇందలి కల్పన మిక్కిలి అద్భుతము. హిందూసంఘదోషములు నేర్పుగ వెల్లడిపఱుపఁబడినవి. ఉమాపతియొక్క సత్ప్రవర్తన ధైర్యము, తెలివి మిక్కిలి కొనియాడఁదగినవి. జయేంద్రుని స్నేహభావము శ్లాఘనీయము. విలాసవతిచర్య మిక్కిలిచమత్కారము. గుణవతి శూరత్వము, విద్య, యుక్తి చదువరుల నాకర్షించును. దాసియొక్క కష్టములు సిద్ధసంకల్పుని యిడుములు నిశ్చయముగా కనులవెంటనీరుగారునట్లు చేయును. ఉమాపతి యుపన్యాసము చదువదగినది. వేయేల పుస్తకము కడవఱకుఁ జదువనిది భోజనమైనను జేయ బుద్ధిపుట్టను. సత్యహరిశ్చంద్రీయాద్యనేకనాటక గ్రంథకర్తలగు బ్రహ్మశ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంతకవిగారిచేఁ జక్కనిపీఠిక వ్రాయఁబడియున్నది.

వెల పోస్టేజిగాక రు 0-10-0

వలయువారు గ్రంథకర్తగారి పేర వ్రాసి తెప్పించుకొనుఁడు

యేటుకూరు
గుంటూరుపోస్టు

యేటుకూరు సీతారామయ్య
గ్రంథకర్త.

చంద్రికా ప్రెస్, గుంటూరు

ప్రధానపోషకులు.

శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్షస్వాములవారు.

శ్రీ రాజా కోటగిరి వెంకటకృష్ణారావు బహాదరు
కుమార జమీందారుగారు గంపలగూడెం

పోషకులు.

1 శ్రీ రాజా నారయప్పారావు సింహాద్ర్యప్పారావు బహాదరు
జమీందారులు, నూజవీడు.

2 అల్లాడి లక్ష్మణరావుగారు కరణము జంగపల్లి

3 రామసింగుగారు నెల్లుట్ల షాపురపు సంస్థానము మానేజరు నెల్లుట్ల

4 రంగావఝ్ఝుల హనుమయ్యగారు జిల్లాకోర్టువకీలు గుంటూరు

5 తాడేపల్లి లక్ష్మీనరసింహారావుగారు ముక్తాదారు చొల్లేరు

6 బీరకాయల రామారావు దేశముఖుగారు రాయగిరి

సహాయులు.

1 అన్నమురాజు సుబ్బారావుగారు నందూరు.

2 నందూరు నరసింహారావుగారు, కరణం, నందూరు.

3 నైషధము సీతాకాంతముగారు మోరంపూడి.

4 మెదకు శేషారావు దేశముఖుగారు, నల్లబల్లి

5 పరాంకుశరావు దేశముఖుగారు, యాడారం.

6 కుప్పా శంకరశాస్త్రిగారు, చివలూరు.

7 హేంజీబు వెంకట్రామారావుగారు వకీలు సిరిసిల్ల.

8 నారసింహారెడ్డి దేశాయిగారు, కాసరబాద.

9 కొండపల్లి అనంతరామారావుగారు, వకీలు, జొనగాం.

10 పిరాట్ల సీతాకాంతముగారు, చింతపల్లి.

11 కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట.

14 తంగెడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు.

13 వెలుగూరి పిచ్చయ్యగారు, కొదమగుండ్ల.

14 తుముగుగోటి నరసింహారావుగారు, తిరుమలగిరి.

15 గొల్లపూడి వేంకటసుబ్బారావుగారు, వాల్కాట్టుబ్రదర్సు, కంపెనీ.

16 దెందుకూరి బ్రహ్మందీక్షితులుగారు గుంటూరు.

17 ఉకుమళ్ల గోపాలరావుగారు, కరణం, అమిదీపురం.

అభినవసరస్వతీ కార్యస్థానమున వెలకు దొరకు పుస్తకములు—

1	అళ్వయాచార్యవిజయము	రు.	0	4	0
2	కరిణీకోద్ధారిణి		0	4	0
3	వాసంతికాపరిణయము } ఇవి నాటకములు.		0	4	0
4	కంసవధము }		0	8	0
5	చమత్కారమంజరి		0	4	0
6	విరూపాక్షపీఠగురుపరంపర		0	2	0
7	నీతిగీతలు (సుమతిశతకమునకు సంస్కృతము)		0	2	0
8	వత్సల నీతిశతకము		0	1	6
9	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము		0	2	0
10	అత్యద్భుతవిమర్శనము		0	5	0
11	నర్సరావుపేట శతావధానము (తిరుపతివేంకటీయము)		0	3	0
12	లక్ష్మీవిలాసము		0	4	0
13	చిత్తూరుజిల్లా తీర్పువిమర్శనము ...		0	4	0
14	పశ్యాంపుశ్యాం		0	2	0
15	సంగదోషము		0	3	0
16	పశ్యశబ్దవిచారము		0	3	0
17	వీరభాగవతము		1	4	0
18	పుళిందావివాహము		0	4	0
19	గురిగింజ		0	1	0
20	గుంటూరుసీమ, తిరుపతివేంకటీయము ...		1	0	0
21	వేమవరాగ్రహారశతావధానము ...		0	12	0
22	పిష్టపేషణము		0	1	0
23	వ్యాసనిష్కాసనము		0	1	0